
సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

తుర్కపల్లి, జూలై 25 : మండలంలోని మాదాపురం గ్రామానికి చెందిన సీస మల్లమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు హైదరాబాద్‌లోని తన నివాసంలో గురువారం అందజేశారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు అన్నారం రాజు, రాముగౌడ్, రీనాశ్, సీస యాదగిరి పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ

మహమ్మాయి కాలనీలో అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ భాస్కర్‌రెడ్డి

భూదాన్ పోచంపల్లి, జూలై 25 : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ భాస్కర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మహమ్మాయి కాలనీలో డ్రగ్స్ నిర్మూలన, సైబర్ నేరాలు – చట్టాలపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలకు యువత బానిసలుగా మారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. విద్యార్థులు, యువకులు ఈవ్‌టీజింగ్‌కు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. చైన్ స్నాచింగ్, దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, 100 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సైదిరెడ్డి, పోలీసులు శ్రీను, రాజశేఖర్, వినోద్‌కుమార్, వెంకటేశ్, గోవర్ధన్ పాల్గొన్నారు.

## 'చలో పోచంపల్లి'కి తరలిన నేతన్నలు

ఆలేరులో ర్యాలీగా వెళ్తున్న నేతన్నలు

ఆలేరురూరల్, జూలై 25 : చలో పోచంపల్లి కార్యక్రమానికి పట్టణం నుంచి నేతన్నలు గురువారం భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం, పద్మశాలి సంఘం అధ్యక్షుడు పాశికంటి శ్రీనివాస్ నివాళులర్పించారు. అనంతరం చేనేత కళాకారులతో కలిసి స్వామి వివేకానంద విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి చేనేత రహిత ప్రింటింగ్ చీరలు, చేనేత చట్టం 1986 అమలుకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు బేతిరాములు, సుదర్శన్, జహంగీర్, బాలస్వామి పాల్గొన్నారు.

## పెండింగ్ డీఏలు విడుదల చేయాలి : పీఆర్‌టీయూ టీఎస్

సభ్యత్వ నమోదులో మాట్లాడుతున్న రామ్మోహన్‌రావు

చౌటుప్పల్, జూలై 25 : పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు జె.రామ్మోహన్‌రావు అన్నారు. పట్టణంలో గురువారం సంఘం సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్‌సీకి 50శాతం ఫీట్‌మెంట్ కలుపాలన్నారు. హెల్త్ కార్డులను అన్ని దవాఖానల్లో అనుమతించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మోటె సత్తయ్య, కోమటి నర్సింహారెడ్డి, వి.కిశోర్, కె.శివకుమార్, మాధవరెడ్డి, సీహెచ్ నర్సయ్య పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

సుధాకర్‌ను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రాజాపేట, జూలై 25 : మండలంలోని మల్లెగూడెం బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి సుధాకర్ తల్లి పోచమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గురువారం సుధాకర్‌ను పరామర్శించారు. వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్, మాజీ జడ్పీటీసీ చామకూర గోపాల్‌గౌడ్, నాయకులు భాస్కర్‌గౌడ్, రాజు, జశ్వంత్, రవి తదితరులున్నారు.

## ఆర్థిక సాయం

ఆలేరులో బాలనర్సయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆలేరు రూరల్, జూలై 25 : మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ జంగాలకాలనీకి చెందిన కళ్లెం బాలనర్సయ్య ఇటీవల మృతి చెందాడు. ఆయన కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ అందజేసిన రూ.5వేల ఆర్థికసాయాన్ని గురువారం బీఆర్ఎస్ నాయకులు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పుట్ట మల్లేశ్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన తాటికాయల కొమురయ్య, లాళ్లపల్లి లాజరస్ ఇటీవల మృతి చెందారు. జై భీం యూత్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం వారి కుటుంబాలను పరామర్శించి రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ మోత్కుపల్లి జ్యోతీప్రవీణ్, సంఘం అధ్యక్షుడు మోత్కుపల్లి నవీన్‌కుమార్, వెంకటేశ్, మహేందర్, సిద్దులు, బాలరాజు, మధు, భానుచందర్, చరణ్, ప్రసాద్, భరత్ పాల్గొన్నారు.

## వైద్యం కోసం విరాళాల సేకరణ

నగదు అందజేస్తున్న వాట్సప్ గ్రూప్ సభ్యులు

మోత్కూరు, జూలై 25 : మున్సిపాలిటీలోని అన్నెపు వాడకు చెందిన గంగాదేవి కృష్ణవేణి వైద్యం కోసం మన మోత్కూరు వాట్సప్ గ్రూప్ ద్వారా దాతల నుంచి సేకరించిన విరాళాలను బాధితురాలి కుటుంబానికి గురువారం అందజేశారు. కొంత కాలంగా కాలేయ వ్యాధితో అస్వస్థతకు గురైన కృష్ణవేణికి కాలేయ మార్పిడి చేయాలని వైద్యులు సూచించారు. పేద కుటుంబానికి చెందిన ఆమె వైద్యం కోసం వాట్సప్ గ్రూప్ ప్రతినిధులు దాతల నుంచి విరాళాలు సేకరించారు. దాతలు అందించిన 38వేల రూపాయలను బాధితురాలి అత్త చంద్రకళకు అందజేశారు. కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు దంతూరి కృష్ణ, మొరిగాల శ్రీను, దబ్బెటి సొంబాబు, జి రామచంద్రు, వెంకన్న, వెంకట్‌రెడ్డి, జనార్దన్, శ్రవణ్, స్వామి పాల్గొన్నారు.

# వర్షంలో వెలవెల

- యాదగిరిగుట్ట కొండపైన కానరాని భక్తులు

భక్తులు లేక నిర్మానుష్యంగా దర్శనమిస్తున్న ఆలయ మాఢవీధులు

యాదగిరిగుట్ట, జూలై 25 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి ప్రధానాలయం నిర్మానుష్యంగా మారింది. గురువారం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి భక్తుల సంఖ్య తగ్గింది. వర్షం కారణంగా స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు రాకపోవడంతో ఆలయ ప్రాంగణాలు, మాఢవీధులు, ప్రసాద విక్రయశాల, క్యూ కాంప్లెక్స్, క్యూ లైన్లు, కల్యాణకట్ట, వ్రత మండపం బోసిపోయినట్లు దర్శనమిస్తున్నాయి. వర్షం కారణంగా వెలుపలి ప్రాకార మండపంలో జరుపాల్సిన స్వామివారి సుదర్శన నారసింహ హోమం, నిత్య తిరుకల్యాణోత్సవం, మాఢవీధుల్లో చేపట్టే వెండి మొక్కు జోడు సేవలను ఉత్తర మొదటి ప్రాకార మండపంలో నిర్వహిస్తున్నారు. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయం ముఖ మండపంలో స్వామివారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా భక్తులతో సువర్ణ పుష్పార్చన జరిపించారు. ఉత్తర భాగం మొదటి ప్రాకార మండపంలో సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ అర్చకులు హోమం జరిపారు. స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవ సేవ అత్యంత వైభవంగా సాగింది. ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి గజ వాహనంపై వేంచేపు చేసి కల్యాణోత్సవ సేవను జరిపారు. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి కల్యాణ తంతు చేపట్టారు. లక్ష్మీసమేతుడైన నారసింహుడిని ఆరాధిస్తూ సుమారు గంటన్నరకు పైగా నిత్య తిరు కల్యాణతంతును జరిపారు. సాయంత్రం స్వామివారికి తిరువీధిసేవ, దర్బార్‌సేవ అత్యంత వైభవంగా చేపట్టారు. పాతగుట్టలో స్వామివారికి నిత్యారాధనలు వైభవంగా సాగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. సుమారు 3వేల మంది భక్తులు మాత్రమే స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ.9,02,396 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

## 'చౌటుప్పల్‌లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలి'

కోర్టు ఎదుట ధర్నా చేస్తున్న న్యాయవాదులు

చౌటుప్పల్, జూలై 25 : చౌటుప్పల్ పట్టణంలో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం రెండో రోజూ ధర్నా చేపట్టారు. రామన్నపేటలో సబ్ కోర్టు ఏర్పాటుకు విడుదలైన జీఓ నెం.50ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సబ్ కోర్టును చౌటుప్పల్‌లో ఏర్పాటు చేసేవరకు పోరాటం చేస్తామని న్యాయవాదులు పేర్కొన్నారు. కార్యక్రమంలో చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షుడు తాడూరి పరమేశ్, పి.మహిపాల్‌రెడ్డి, జె.శేఖర్, జె.శ్రీశైలం, ముత్యాల సత్తిరెడ్డి పాల్గొన్నారు.

## దళితులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ

దళితులు సాగు చేసుకుంటున్న భూమిని పరిశీలించి వారితో మాట్లాడుతున్న కొండమడుగు నర్సింహ

భువనగిరి కలెక్టరేట్, జూలై 25 : ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్న దళితులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని హన్మాపురం గ్రామంలో దళితులు సాగు చేసుకుంటున్న 87 సర్వే నెంబర్‌లోని 15 ఎకరాల 12 గుంటల భూమిని సింగిల్ విండో డైరెక్టర్ దయ్యాల నర్సింహ, రైతులతో కలిసి గురువారం పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. 14 ఎస్సీ కుటుంబాలకు చెందిన 29మంది ప్రభుత్వ భూమిని సేద్యం చేసుకుంటున్నారని, వారందరికీ కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ భూమిని కాజేయడానికి కొంతమంది భూస్వాములు ప్రయత్నం చేస్తున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి భూమిని సర్వే చేసి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులను కోరారు. అనంతరం కొత్త పాస్‌బుక్కుల సాధన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బిచ్చాల మహేందర్, ప్రధాన కార్యదర్శిగా ముడుగుల రాజు, గౌరవాధ్యక్షుడిగా ముడుగుల అంజయ్య, ఉపాధ్యక్షుడిగా బండారి రామచందర్, సహాయ కార్యదర్శిగా చందుపట్ల మల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా పలువురు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో బాలరాజు, బాలనర్సింహ, మైసయ్య, కొండల్, ప్రభాకర్, ఉప్పలయ్య, మహేశ్, వెంకన్న, భిక్షపతి, రమేశ్ పాల్గొన్నారు.

## గుండాల డిప్యూటీ తాసీల్దార్‌గా నీలిమ

డీటీగా బాధ్యతలు స్వీకరిస్తున్న నీలిమ

గుండాల, జూలై 25 : మండల డిప్యూటీ తాసీల్దార్‌గా ఎన్.నీలిమ గురువారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌లో ఎస్‌డీసీ యూనిట్-1(భూసేకరణ విభాగం)లో పని చేసిన నీలిమ బదిలీపై గుండాలకు వచ్చారు. గుండాల డీటీ దాచ శ్రీనివాస్ కలెక్టరేట్ ఎస్‌డీసీ యూనిట్-1(భూసేకరణ విభాగం)కు బదిలీపై వెళ్లారు. అదే విధంగా మండల ఆర్ ఐగా ఎ.అనసూర్య బాధ్యతలు చేపట్టారు. ఈమె మోత్కూర్‌లో విధులు నిర్వర్తించి బదిలీపై వచ్చారు. గుండాల ఆర్ఐ వెంకటేశ్వర్లు ఆత్మకూరు(ఎం)కు బదిలీపై వెళ్లారు.

## విద్యార్థుల కళారూపాల ప్రదర్శన

ఆత్మకూరు(ఎం) : కొరటికల్ ఉన్నత పాఠశాలలో కళారూపాలను పదర్శిస్తున్న విద్యార్థులు

ఆత్మకూరు(ఎం), జూలై 25 : శిక్షసప్తాహ కార్యక్రమంలో భాగంగా జాతీయ సమైక్యత అంశంలో మండలంలోని కొరటికల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం దేశంలో జరిగే వివిధ పండుగలు, జాతీయ దినోత్సవాల ప్రత్యేకతను చాటుతూ కళారూపాలను ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయుడు వెంకన్న, ఉపాధ్యాయులు స్వామి, రవి, వరప్రసాద్, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని జనంపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్యాన్సీ డ్రెస్‌లో భాగంగా గురువారం విద్యార్థులు భరతమాత, మహాత్మా గాంధీ, ఝాన్సీ లక్ష్మీబాయ్, సావిత్రిబాయి పూలే, ఇందిరాగాంధీ, గోపికల వేషధారణలతో అలరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు విజయ మాధవి అభినందించారు. ఉపాధ్యాయులు మట్టారెడ్డి, ఆనంద్‌రావు, నర్సింహ, యాదగిరి, భాస్కరాచారి, శంకర్, జాన్‌రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులు ఏకాగ్రతతో చదువాలి : అంజిరెడ్డి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మోటివేషనల్ స్పీకర్ అంజిరెడ్డి

మోత్కూరు, జూలై 25 : విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఇంపాక్ట్ సర్టిఫైడ్, ట్రైనర్, మోటివేషనల్ స్పీకర్ జి.అంజిరెడ్డి అన్నారు. మండలంలోని దాచారం, బుజిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఇంఫాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో సభ్యులు పి.రమేశ్, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, వెంకటేవ్ పాల్గొన్నారు.

## నేడు ఎస్సీ గురుకుల కాలేజీలో స్పాట్ కౌన్సెలింగ్

మోత్కూరు, జూలై 25 : మోత్కూరు ఎస్సీ గురుకుల బాలుర కళాశాలలో మిగిలిన ఇంటర్మీడియట్ సీట్ల భర్తీ కోసం శుక్రవారం కళాశాలలో స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ శారద గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ఫస్టియర్ బైపీసీ గ్రూప్‌లో ఎస్సీ 21, క్రిస్టియన్ 1, ఎస్టీ 2, బీసీ 3, మైనార్టీ 1, ఓసీ 1.. మొత్తం 29 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు కళాశాలలో ఉదయం 9గంటల నుంచి జరుగనున్న స్పాట్ కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని సూచించారు.

## ఎఫ్ఎస్‌సీఎస్ ద్వారా కోటి పంట రుణాలు

మోత్కూరు, జూలై 25 : మోత్కూరు రైతు సహకార సంఘం ద్వారా పంట రుణం పొందిన రైతులకు తిరిగి పంట రుణాలు ఇవ్వడం కోసం ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసిందని సంఘం చైర్మన్ పేలపుడి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీ పొందిన రైతులకు తిరిగి పంట రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా సంఘంలోని కొత్తగా పంట రుణాలు పొందాలనుకున్న రైతులకు కూడా రుణ సదుపాయం కల్పించనున్నామన్నారు. సంఘం సీఈఓ కె.వరలక్ష్మి పాల్గొన్నారు.

## ఎంపీఓగా కిషన్ బాధ్యతలు

రాజాపేట, జూలై 25 : మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఎంపీఓగా కిషన్ గురువారం బాధ్యతలను స్వీకరించారు. కిషన్ మోటకొండూరు నుంచి నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ప్రస్తుత ఎంపీఓ దినకర్ భువనగిరికి బదిలీపై వెళ్లారు.

## సమస్యల పరిష్కారం కోసం నేడు సీపీఐ ఉపవాస దీక్ష

భువనగిరి కలెక్టరేట్, జూలై 25 : సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం తాసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ ఒకరోజు ఉపవాస దీక్ష చేపట్టనున్నట్లు ఆ పార్టీ పట్టణ కార్యదర్శి పుట్ట రమేశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భువనగిరి మండలం, పట్టణం పరిధిలోని ప్రభుత్వ మిగులు భూములను నిరుపేదలకు ఇచ్చి ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుతాన్ని కోరారు. ఉపవాస దీక్ష ప్రారంభానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా నాయకులు హాజరవుతారని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చౌటుప్పల్ రూరల్, జూలై 25 : మండలంలోని కొయ్యలగూడెం గ్రామం వద్ద జాతీయ రహదారి 65పై జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. జార్ఖండ్ రాష్ట్రంలోని గుమ్‌లా జిల్లా సన్‌వారియా గ్రామానికి చెందిన శంకర్ ఓరియన్(35) పోచంపల్లి మండలం దోతిగూడెం గ్రామ పరిధిలోని ఓ ప్రైవేటు పరిశ్రమలో వలస కార్మికుడిగా పని చేస్తున్నాడు. గురువారం కొయ్యలగూడెం గ్రామానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డు దాటుతుండగా.. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న డీసీఎం ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలు కావడంతో చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. ప్రమాదానికి కారణమైన డీసీఎం డ్రైవర్ ఏపీలోని కోనసీమ జిల్లా తూర్పులంక గ్రామానికి చెందిన మచ్చ సాయిబాబుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## గుండెపోటుతో మాజీ ఉప సర్పంచ్ యాదయ్య మృతి

చౌటుప్పల్ రూరల్, జూలై 25 : మండలంలోని కాట్రేవు గ్రామ మాజీ ఉప సర్పంచ్ బోయ యాదయ్య (62) గురువారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందాడు. దళితుల హక్కుల కోసం, గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన ఆయన అకస్మాత్తుగా మృతి చెందడం పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## రైతు బీమాను సద్వినియోగం చేసుకోవాలి

- డీఏఓ అనూరాధ

వలిగొండలో రైతు బీమా దరఖాస్తులు స్వీకరిస్తున్న డీఏఓ అనూరాధ

వలిగొండ, జూలై 25 : ప్రభుత్వం అందిస్తున్న రైతు బీమాను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని డీఏఓ అనూరాధ అన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి ఎరువుల స్టాక్‌తోపాటు రశీదు పుస్తకాలు, రికార్డులు, రుణమాఫీ లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు. రుణమాఫీ అయిన రైతుల బ్యాంక్ ఖాతాల్లో నిధులు జమ అయ్యాయా.. లేదా? రైతులు తమ ఎకౌంట్లను పరిశీలించుకోవాలన్నారు. రుణమాఫీ పొందిన రైతులు కొత్త లోన్ తీసుకోవాలని సూచించారు. అనంతరం పహిల్వాన్‌పూర్ గ్రామంలో రుణమాఫీ పొందిన లబ్ధిదారులతో మాట్లాడారు. రుణమాఫీపై అపోహలు వద్దన్నారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు బీమా దరఖాస్తులను స్వీకరించారు. వచ్చే నెల 5లోపు అర్హులైన రైతులు రైతు బీమా చేయించుకోవాలని రైతులను కోరారు. కార్యక్రమంలో ఏఓ అంజనీదేవి, ఏఈఓలు శృతి, మహేశ్, రైతులు పాల్గొన్నారు.

## చీడపీడల నివారణకు సమగ్ర చర్యలు చేపట్టాలి

- ఏడీఏ జ్యోతి

శిక్షణలో మాట్లాడుతున్న ఏడీఏ జ్యోతి

భువనగిరి కలెక్టరేట్, జూలై 25 : ధాన్యం నిల్వల్లో చీడపీడల నివారణకు రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని ఏడీఏ పి.జ్యోతి అన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేయు గిడ్డంగులు, నిల్వ ధాన్యంపై రుణాలు అనే అంశంపై మండలంలోని ముత్తిరెడ్డిగూడెం రైతు వేదికలో గురువారం నిర్వహించిన ఒక్కరోజు శిక్షణలో ఆమె మాట్లాడారు. వరి, పత్తి పంటల్లో చీడపీడల నివారణపై వివరించారు. వరి నాటిన 15రోజులకు ఎకరానికి 10కిలోల కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు గానీ, 8కిలోల కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గానీ, 4కిలోల క్లోరంత్రనిలిప్రోల్ గుళికలను గానీ ఇసుకలో కలిపి వెదజల్లి కాండం తొలిచే పురుగును నివారించాలన్నారు. దోమ పోటు నివారణకు నాటే టప్పుడు ప్రతి 2మీటర్లకు తూర్పు, పడమర దిశలో కాలిబాటలు వదలాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త బి.అనిల్‌కుమార్, శాస్త్రవేత్తలు కె.మమత, పి.జ్యోతి, ఏఓ ఎస్.పావని, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.వేణు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలి

- జిల్లా మహిళా సాధికారత మిషన్ కో ఆర్డినేటర్ హర్ష

విద్యార్థులకు క్రీడా పరికరాలు అందజేస్తున్న జిల్లా మహిళా సాధికారత మిషన్ కో ఆర్డినేటర్ హర్ష

మోటకొండూర్, జూలై 25 : ఆడపిల్లలు విద్యతోపాటు అన్ని రంగాల్లోనూ ముందుండాలని జిల్లా మహిళా సాధికారత మిషన్ కో ఆర్డినేటర్ హర్ష అన్నారు. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతీబా పూలే గురుకుల పాఠశాల విద్యార్థులకు గురువారం క్రీడా వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించి మంచి పేరు సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత మిషన్ కో ఆర్డినేటర్లు భార్గవి, మనీషా, పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

కేజీబీవీలో గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న జిల్లా బాలికలు, శిశు అభివృద్ధి అధికారి రాధ

ఆత్మకూరు(ఎం), జూలై 25 : బాలికలు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా బాలికల శిశు అభివృద్ధి అధికారి రాధ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో జిల్లా మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం మిషన్ కోఆర్డినేటర్లు హర్ష, భార్గవి, మనీష, పాఠశాల ప్రత్యేకాధికారి పద్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలే జీవకోటికి ప్రాణాధారం

- భూదాన్ పోచంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి తదితరులు

భూదాన్ పోచంపల్లి, జూలై 25 : మొక్కలే జీవకోటికి ప్రాణాధారమని, పచ్చదనం లేకుండా ప్రపంచం మనుగడ కష్టమని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి అన్నారు. వన మహోత్సవంలో భాగంగా గురువారం మున్సిపల్ పరిధిలో హరివిల్లు వెంచర్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.

కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వీరారెడ్డి, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్ సామల మల్లారెడ్డి, కుడికాల అఖిల, ఏఈ శ్రీరాములు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి : సీపీఎం

చౌటుప్పల్ రూరల్, జూలై 25 : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బూర్గు కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని తూర్పుగూడెం, మందళ్లగూడెం, సింగరాయ చెర్వు గ్రామాల్లో గురువారం పోరుబాట కార్యక్రమంలో భాగంగా సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సమస్యలపై మందళ్లగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు చెన్నబోయిన వెంకటేశం, కొండె శ్రీశైలం, ఇట్టబోయిన శేఖర్, అంజయ్య, సాలయ్య, వ